# తాయారమ్మ కళాసేవ

శ్రీమతి ఉషారాణి బి. ఏ.

తాయారమ్మ ఒక బీద కుటుంబంలో పుట్టింది. చాలామంది అన్నదమ్ములుండడంచేతా పెళ్లి కావలసిన నలుగు రక్కలుండడం చేతా తాయారమ్మకి చదువు నేర్పించలేదు. తన 12 వ యేట నే తాయారమ్మకి తల్లితండ్రులమీద ఒక విధమైన ద్వేషం ఏర్పడింది. తోడి పిల్లలందరూ చక్కగా పట్టులంగాలు వేసుకుని కార్లలో తిరుగుతుంటే, తన వాళ్లు తనకి తగిన న్యాయం చేయలేదనీ, తను వారి పెంపుడు పిల్లననీ అనుకొనేది.

రాజమండ్రినుంచి ఒకరోజు ఆమె బాబాయి శివకామేశ్వరయ్య వాళ్లవూరు వస్తే, చదువుకుంటాననే నెపంతో అతనితో ప్రయాణం కట్టింది. డబ్బు కక్కుర్తితో బాధపడుతున్న తల్లితండ్రులకు గాని, సంసారబాధ్యత లేని బాబాయికి గాని ఇది కష్టం కలిగించలేదు. రాజమండ్రిలో బాబాయి ఉంచుకొంటున్న భోగంది, త్రివేణి దగ్గిర తాయారమ్మకి అదో రకమైన నడవడి అలవాటు కాసాగింది. స్కూలికి వెళ్లినా నాట్యంమీదా, సంగీతంమీదా, నాటకాలమీదా ఆమె దృష్టి పరిగెత్తసాగింది. అతిగారాబంగా చూచుకొంటున్న కామేశ్వరయ్యకి ఇవన్నీ ముందు ముందు కష్టాలని కలిగిస్తాయేమోనని తోచలేదు. తాను వచ్చిన పెంకుటింటికీ, ఈ లలిత కళల ముత్యాలభవనానికీ తాయారమ్మ ఎంతో తేడా చూసింది. అదృష్టమంతా యిందులోనే వుందనుకుని మెల్లిగా ఈ వాతావరణానికి అలవాటు పడ్డది.

తాయారుకి 18 వ ఏటనే పెళ్లి చేయాలని తల్లీ తండ్రీ ఎంత ప్రయత్నించినా మంచి సంబంధం దొరకలేదు. తాను సుఖమైన జీవితం గడపాలంటే మొగుణ్ని మంచివాడినిగా ఏరుకోవడంలో వుందనీ, స్త్రీ స్వాతంత్ర్యం, సౌఖ్యం ఆ మహానుభావుడు అణగి మణగి పడుండడంలోనే వుందనీ త్రివేణి తాయారుకి నీతులు బోధించింది.

తాయారు కోటేశ్వరరావును చేసుకుంటానని ఒప్పుకొనేటప్పుడు, పెళ్లిఅంటే ఏమిటో, దాని బాధ్యతలంటే

పదార్థంలాంటిది. జీవితం అనే బాటమీద ఏ ముళ్లూ గుచ్చుకోకండా. మల్లెపూలమీద నడచినట్లు, నడవాలని అతని ఉద్దేశం. అందుకనే అతనిలో ఆత్మగౌరవం, బాధ్యతలు పైన వేసుకోవడం చాలా తక్కువ. ఒక

ఏమిటో ఆమెకు సరిగా తెలియవు. మొగుడి బలవంతంమీద తాయారు తనపేరు శారదగా మార్చుకుంది. కోటేశ్వరరావు నాలుగోఫారందాకా చదివాడు. అత్త సోమరిపోతు. కష్టపడి డబ్బు సంపాదిద్దామని కాని, సంఘానికి తలొగ్గే ఆత్మగౌరవం గాని అతనిలో లేవు. అవన్నీ తన కున్నాయని పెళ్లాంమీద అధికారం చేసేవాడు మొదట్లో. కాని అదంతా ఒట్టిదని శారద త్వరలోనే గ్రహించింది.

నిరుద్యోగంతో మద్రాసువంటి మహాపట్టణంలో కాపురం చేయడం ఇద్దరికీ కష్టమని తోచింది. తన స్నేహితురాలి ప్రోత్సాహంతో శారద సినిమాలో చేర్తానని భర్తతో అంది. మొదట్లో కొంచెం ఎదిర్చినా, భార్య కళాసేవ చేస్తానంటే తను అడ్డుపడడం స్త్రీ స్వాతంత్ర్యానికి భంగం అనుకున్నాడు. శారదకి నృత్యం సంగీతం బాగా వచ్చినా రూపం తక్కువ. అందుకనే ఆమెకి ఎక్కువ బుక్కింగులు రాలేదు. తీరా సినిమాలో అడుగుపెట్టిన తరవాత తను పెద్ద తార కాలేదని శారదా, ఫలానా సినిమాతార భర్త అని తనని నలుగురూ గుర్తించటం లేదని కోటేశ్వరరావూ లోలోన కుమిలిపోయేవారు.

"ఏమే, శారదా నువ్వు సినిమాల్లోకి దిగావుటగా ? అయినా నీ మొగుడు ఎట్లా ఒప్పుకున్నాడమ్మా?" అని ఎవరన్నా అంటే, "ఆ, దాంట్లో తప్పేముంది ? సినిమాల్లో వేసిన వాళ్లందరూ చెడిపోతారా యేం" చెడిపోయే వాళ్లు ఎప్పుడైనా చెడిపోతారు. అయినా ఆడవాళ్లు ఆఫీసుల్లో మొగవాళ్ళతో ఉద్యోగాలు చెయ్యటంలేదూ? ఇదీ అంతే. ఆ ఉద్యోగాలు కేవలం ధనార్జన కోసరం చేస్తున్నవి. నేను కళాసేవ చేస్తున్నాను. మర్చిపోకండి,"అనేది.

కోటేశ్వరరావు ఎప్పుడూ మనస్సు కష్టపెట్టుకొనే స్వభావం గలవాడు కాదు. అతనికి, జీవితం అంటే ఒక తియ్యటి



మంత్రి పోలాహోర్వి సీతారామరెడ్డిగారికుమార్తె సౌ॥ జయలక్ష్మి, బి. హెచ్. కేశవరెడ్డిగార్ల వివాహం ఇటీవల మద్రాసులో జరిగింది.

రోజున అతడు శారద దగ్గరకొచ్చి యిలా అన్నాడు:

"ఏమో శారదా, చూసు, ఆ బసవయ్య గారు నిన్ను యివాళ ఏడుగంటలకి రమ్మన్నారు. ఏదో వేషం యిస్తారుట"

శారద ఏమీ మాట్లాడలేదు. ఈ విధంగానే శారద నాతడు విచ్చలవిడిగా ప్రతి వాళ్ళ దగ్గరకీ వెళ్లనిచ్చేవాడు. వచ్చె నోట్ల కట్టలు చూసుకుని తృప్తిపడేవాడు.

కొన్నాళ్ళకి కోటేశ్వరరావు, శారదా ఒక పెద్ద మేడకట్టారు. రోజు సాయంత్రం అవగానే అతడు వీధులమ్మడి బయలుదేరే వాడు, ఎవరైనా కొరున్నవాళ్లు, డబ్బున్నవాళ్లు కనిపిస్తారేమోనని. వాళ్ళకంత ఐశ్వర్యం ఎక్కడినించి వచ్చిందని ఎవరూ ప్రశ్నించడానికి సాహసించలేదు. సినిమాలో నటిస్తోంది ఆమాత్రం మేడ కట్టలేరాయేం అనుకునేవారు"

కోటేశ్వరరావు ఆప్తబంధువులూ, అతని మేలుగోరే స్నేహితులూ, "ఏరా కోటేశం నీ పెళ్లాం మరీ ఏ సినిమాథియేటర్లో చూచినా, ఏ హోటల్లో చూచినా కనుపిస్తోవుంటుంది. సినిమాలో నటిస్తున్నంత మాత్రాన మంచిసంస్కారంగల కుటుంబంనుండి వచ్చిన పిల్ల అలా తిరుగొచ్చా," అనేవారు బాధతో.

దానికి కోటేశ్వరరావు జవాబు యిది. "ఆవిడ చదువుకుంది. కావలసినంత సంస్కారముంది. మంచి కుటుంబంలోంచి వచ్చింది సినిమాల్లో నటిస్తోంది. జాగ్రత్త. ఆమె కన్యగాదు. వివాహితురాలు. ఇది 20-వ శతాబ్దం. మీరందరూ స్త్రీ స్వాతంత్ర్యం కావాలంటారు. భార్యలకి ఆమాత్రం స్వాతంత్ర్యం యివ్వకపోతే ఇంక మన సంస్కారమంతా ఎందుకు, వృథా కాక. ఆడవాళ్లు ఉద్యోగాలు చేయటంలేదూ అలాగే? నా భార్యకూడ సినిమాల్లో వేస్తోంది. ఏం నలుగురుమగాళ్లతో వేస్తే తప్పా? అదంతా కళారాధన. ఆమెకు కళలను పోషించడం అంటే ఎంతో సరదా. డబ్బుకోసరం కాదు సుమండీ ఈపని చేస్తుంట. ఆమె కళారాధన చేయటానికి నేనామెకు సంపూర్ణ స్వాతంత్ర్యంయిచ్చాను. మనసార ప్రేమించడం అంటే ఏమిటి, ఆనందానికి అడ్డు రాకపోవడమే. నే నిప్పుడు చేస్తున్నది అపనే. ఆమె మహా పతివ్రత. నిష్కళంక ఆమె కళాసేవ చేస్తున్న ఒక దేవకన్య. నే నామెను గాఢంగా ప్రేమించాను."

ఇటువంటి భర్త దొరికినందుకు తాయారమ్మని అదృష్టవంతురాలనాలా? దురదృష్టవంతురాలనాలా? ★


# నపుంసకతైలం

అంగ నరములు బలహీనత చెంది చిన్నదైన, తిర్గి యథాప్రకారమై పూర్తి సౌఖ్య మనుభవించుటకు 45 యేండ్ల ప్రఖ్యాతి చెందినది.

1 సీసా రూ. 10/ కల్లార్ వి.పి.రూ 1-0-0.

ఆర్డరుతో రు 1/- పంపవలెను.

డా॥ రత్నం సన్స్ మెడికల్ హాల్

మలకపేట బిల్డింగ్స్,

హైద్రాబాద్, దక్కన్.



# వినపాముల సీతారామయ్యా అండ్ కో.,

పార్కు రోడ్డు :: విజయవాడ.

గుంటూరు బ్రాంచి :: రైలుపేట, గుంటూరు.

ఏజన్సీలు : ఒంగోలు - చీరాల - బాపట్ల - పొన్నూరు - తెనాలి - నర్సారావుపేట - మార్కాపురం - ఏలూరు - రాజమండ్రి.

"పెట్టర్", "పెట్టర్-ఫీల్డింగ్" ఇంజన్లు, "కిర్లోస్కర్" పంపులు, చెఱకుగానుగలు, "కిర్లోస్కర్-బ్రష్" మోటారు పంపుసెట్లు.

సేల్సు - సర్వీసు గ్యారంటీ.,

—: డిస్ట్రిబ్యూటర్లు :—

కృష్ణా, గుంటూరు, తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాలకు.



